# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 07-03-2016**

తెలంగాణ - మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య నిర్మించ తలపెట్టిన పలు ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకునేందుకు ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు బృందం ముంబైకి చేరుకుంది.

మధ్యాహ్నం 12.40 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట నుంచి బయలుదేరి 2.20 ని.లకు ముబై ఛత్రపతి శివాజి విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుండి మహారాష్ట్ర గవర్నర్ ఆహ్వానం మేరకు నేరుగా రాజ్ భవన్ చేరుకున్నారు.

ముఖ్యమంత్రికి గవర్నర్ శ్రీ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం రాజ్ భవన్ లో సిఎం, మంత్రులు, అధికారులకు విద్యాసాగర్ రావు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి అతిథ్యమిచ్చారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా, మంగళవారం నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రితో జరిపే చర్చలు, చేసుకునే ఒప్పందాలకు సంబంధించి నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, అధికారులు, ఇంజనీర్లతో సిఎం కేసిఆర్ చర్చించారు. ఇచ్చి పుచ్చుకునే ధోరణతో...రెండు రాష్ట్రాలకు ఉభయ కుశలోపరి పద్దతిలో గోదావరి ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన (ఎంఓయు) పరస్పర అవగాహన ఒప్పందాలుండాలని సిఎం ఆకాంక్షించారు.

మంగళవారం నాటి మహారాష్ట్ర ఒప్పందానికి అంతా సిద్దంగా ఉన్నామని అధికారులు సిఎం కేసిఆర్ కు వివరించారు. ముంబైకి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో బయలుదేరి వచ్చిన వారిలో నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, గృహనిర్మాణం (హౌసింగ్) మరియు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, అటవీ శాఖ, బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి జోగు రామన్న, ప్లానింగ్ కమిషన్ డిప్యూటి చైర్మన్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్, ప్రభుత్వ

సలహాదారు (ఇరిగేషన్) విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, సిఎం అదనపు కార్యదర్శి స్మితా సభర్వాల్, సిఎం ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.కె.జోషి, ఇఎన్సి మురళీధర్ రావు, సిఇ భగవంతరావు, ఒఎస్డి శ్రీధర్ దేశ్ పాండే, వ్యాప్కో ప్రతినిధి శంబు అజాద్, సిఇ వెంకటేశ్వర్లు తదితరులు సిఎం వెంట ఉన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**